నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం 24
ఏప్రిల్ 2026

ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

పెబ్బేరు ఏప్రిల్ 23 (నినాదం):
పెబ్బేర్ మున్సిపాలిటీలో సగర (ఉప్పర) సంఘం ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గంగాదేవిని భూమికి తీసుకువచ్చిన మహర్షి భగీరథుని స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మున్సిపాలిటీ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడుతూ భగీరథ మహర్షి జయంతి హిందూ సంప్రదాయంలో ఒక ముఖ్యమైన ఆధ్యాత్మిక సందర్భంగా భావించబడుతుంది. గంగానదిని భూమికి తీసుకువచ్చిన మహర్షిగా భగీరథుడు ప్రసిద్ధి చెందారు. ఆయన కథ పురాణాల్లో విశేష ప్రాధాన్యం కలిగి ఉంది. పురాణాల ప్రకారం, భగీరథుడు తన పూర్వికుల ఆత్మలకు మోక్షం కలగాలనే సంకల్పంతో కఠోర తపస్సు చేశాడు. ఆయన దీర్ఘకాలం ఒంటికాలిపై నిలబడి పరమశివుడు ను ప్రసన్నం చేసుకున్నాడు. అనంతరం గంగాదేవిని భూమికి తీసుకురావడానికి ఆయన ఆశీర్వాదం అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్, బోయ శంకర్ నాయుడు, శివ సాయి, మంగరాయి మన్యం, వల్లపురెడ్డి సౌజన్య దిలీప్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో పోటాపోటీగా టెండర్ పాటలు

హుజూర్ నగర్, ఏప్రిల్ 23 (నినాదం):
శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రము నందు తేది: 23-04-2026, గురువారము మ 2-00 గంటల నుండి టెండర్ -కం- బహిరంగ వేలములు 1. తలనీలాలు ప్రోగుచేసుకొను హక్కు, 2. కిరాణం, జనరల్ ఀ ఫ్యాన్సీ సామాగ్రి అమ్ముకొను హక్కులు పర్యవేక్షణ నిమిత్తం ఎమ్.పి లక్ష్మణరావు, కార్యనిర్వహణాధికారి, శ్రీ ఆదివరాహలక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానం, బూరుగడ్డ మరియు దేవాలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్కుమార్, నిర్వహణాధికారి బి.జ్యోతి వారల ఆధ్వర్యంలో నిర్వహించుట జరిగినది. ఇట్టి వేలములలో మొదటగా తలనీలాలు సేకరించుకొను హక్కు వేలము నిర్వహించగా 14 మంది డిపాజిట్ చెల్లించి పాల్గొని పోటా పోటీగా పాట పాడి జె. శ్రీనివాస్ తండ్రి నాగరాజు, దాచేపల్లి గ్రామం వారు రూ.16,60,000/- లకు హెచ్చు పాట పాడి పాటను కైవసం చేసుకున్నారు. మరియు కిరాణం, జనరల్ ఀ ఫ్యాన్సీ సామాగ్రి అమ్ముకొను హక్కునకు డిపాజిట్దారులు ఎవ్వరూ రానందున ఇట్టి వేలము వాయిదా వేయడమైనది. ఇట్టి వేలం పాట త్వరలో నిర్వహించబడునని తెలిపారు.

వడదెబ్బతో ఫోటోగ్రాఫర్ మృతి...

మంథని, ఏప్రిల్ 23 (నినాదం):

మంథని పట్టణానికి చెందిన శ్రీ రామ ఫోటో స్టూడియో యజమాని గంధం నగేష్ (55) వడదెబ్బతో ఆకస్మికంగా మృతి చెందాడు. గురువారం విధినిర్వహణలో ముత్తారం మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి ద్విచక్ర వాహనం పై వెళ్లి కర్మ వేద కార్యక్రమానికి ఫోటోలు తీసి మధ్యాహ్నం రెండు గంటలకు ఇంటికి వచ్చి అకస్మాత్తుగా పడిపోయాడు. వెంటనే కుటుంబ సభ్యులు మంథని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా అప్పటికప్పుడే మృతి చెందారని వైద్యులు ధ్రువీకరించారు. ఫోటోగ్రాఫర్ మృతి పట్ల మంథని పట్టణంలోని ఫోటోగ్రాఫర్ల యూనియన్ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

-జడ్జి దుర్గం గణేశ్

సుల్తానాబాద్, ఏప్రిల్ 23(నినాదం):
ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండా లని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. గురువారం మండల న్యాయ సే వాదికారా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని కా ట్నపల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడు తూ గ్రామ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అం దాలని, చట్టాలపై అవగాహన కల్పించాలనే ఉద్దే శంతో పలు గ్రామాలలో న్యాయ విజ్ఞాన సదస్సు లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కుటుం బ తగాదాలు, ఆస్తి తగాదాలు కు సంబంధించి సుల్తానాబాద్ కోర్టులో న్యాయసేవాధికార సంస్థ ను సంప్రదించినట్లయితే తగు న్యాయ సహాయం అందిస్తామని అన్నారు. ఇటీవల కాట్నపల్లి ఇటుక బట్టీలో కుక్కల దాడిలో బాలిక మృతి చెందడం బాధాకరమని అన్నారు. ఇటుక బట్టీ యజమా నులు కార్మికుల కుటుంబాలకు రక్షణ కల్పించాల ని, కుక్కలు బారిన పడకుండా ఇటుక బట్టీల చు ట్టూ ప్రహరీ గోడ నిర్మించి తగు జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు. అనంతరం ఇటుక బట్టీలో మృతి చెందిన బాలిక కుటుంబానికి గ్రామ పంచా యతీ ఆధ్వర్యంలో 20 వేల రూపాయల ఆర్థిక సహాయం తో పాటు 25 కిలోల బియ్యం, నిత్యా వసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోడ్నాల రవీంద ర్, ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, న్యాయవాదు లు బోయిని భూమయ్య, సామల రాజేంద్ర ప్రసా ద్, వడ్లకొండ రవికిరణ్, సర్పంచ్ పోగుల ఓగుల పూజ రాజేందర్, ఎంపీవో మౌనిక , గ్రామ కార్య దర్శి రమేష్, జీపీవో దివ్య, ఉప సర్పంచ్ దాసరి రాయమల్లు, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

నేడు ప్రధానమంత్రి సంసద్ ఖేల్ విజేతలకు బహుమతి ప్రధానోత్సవం

అమరచింత, ఏప్రిల్ 23, (నినాదం):

మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ ఆధ్వర్యంలో నేడు సాయంత్రం 4 గంటలకు మహబూబ్నగర్ లోని జిల్లా స్టేడియం గ్రౌండ్ లో జరిగే ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం జరుగుతుంది బిజెపి రాష్ట్ర నేత బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. ముఖ్య అతిథిగా శివ ప్రతాప్ శుక్లా హాజరవుతున్నారని పేర్కొన్నారు. పార్లమెంటు స్థాయి పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందని ఈ కార్యక్రమానికి క్రీడాకారులు భాజపా నాయకులు కార్యకర్తలు భారీగా హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

దేశంలో కనికరం లేని పార్టీ కాంగ్రెస్ పార్టీనే

-మేనిఫెస్టో హామీలను తుంగలో తొక్కుతున్న మంథని ఎమ్మెల్యే

-ఆర్టీసీ కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్లు నెరవేర్చాలే

-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని ఏప్రిల్ 23 (నినాదం):
దేశంలో కనికరం లేని పార్టీ ఏదైనా ఉంటే అంటే అది కాంగ్రెస్ పార్టీనేనని, పాకిస్తాన్ తీవ్రవాదుల కంటే ప్రమాదకరమైందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు,. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెకు ఆయన సంఘీబావం తెలుపుతూ గురు వారం సమ్మె శిబిరాన్ని ఆయన భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పాకిస్తాన్ తీవ్రవాదులు కనికరం చూపుతా రేమో కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం కనికరం చూపద న్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు ఎలా ఉంటుందో అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ విధంగా ఉంటుందో చూస్తున్నామని అన్నారు. ఈనాడు ఇంత ప్రజా చైతన్యం, ఏఐ వస్తున్న క్రమంతో పాటు సోషల్ మీడియా ప్రభావం ఉన్నా కూడా కాంగ్రెస్ పార్టీ అవలీలగా అన్యాయం చేస్తుందన్నారు. కళ్ల ముందే అనేక అక్రమాలు, అన్యాయాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేద న్నారు. ఆనాడు ఇందిరాగాంధీ ఎమర్జెన్సీలో ఉన్న ట్లుగా ఉందన్నారు. రాజ్యాంగ బద్ధంగానే పని చేస్తూ మన హక్కుల సాధన కోసం చేస్తున్న పోరాటంలో న్యాయ బద్ధత ఉందని, ఈ క్రమంలో పోలీసులు ఇబ్బంది పెట్టడం బాధాకరమని అన్నారు. ఆనాడు మానీఫెస్టోలో అనేక హామీలు ఇచ్చి మోసం చేసి అధికారంలోకి వచ్చారని, ఇందులో మంథని ఎమ్మెల్యే పాత్ర కీలకమైందన్నారు. మేనీఫెస్టో రాసి ఇటు మంథని నియోజకవర్గ ప్రజలతో పాటు యావత్ రాష్ట్ర ప్రజలను మోసం చేసిన చరిత్ర మం థని ఎమ్మెల్యేదని ఆయన అన్నారు. ఆనాడు మానీ ఫెస్టోలో ఆర్టీసీ కార్మికుల సంక్షేమాన్ని కోరుతూ ప్రభుత్వ అధికారులతో సమానంగా వేతనాలు ఇస్త మని, రెండు పీఆర్సీలు ఇస్తామని, యూనియన్లను పునరుద్దరిస్తమని అన్నారని, కానీ ఈనాడు మానీ ఫెస్టో కమిటి చైర్మన్కు ఆ హామీలు గుర్తుకు లేవని విమర్శించారు. మంథని ఎమ్మెల్యే చదువుకున్న వ్యక్తివి అయితే మానీఫెస్టోను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎన్ని రోజులైనా మీతో పాటే మేముంటాం...
జక్కు శ్రీహర్షిణీ రాకేష్, జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ భూపాలపల్లి
తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మె ఎన్ని రోజులు జరిగినా మీతో పాటే మేం అండగా ఉంటామని భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్ అన్నారు, మంథని ఆర్టీసీ డిపో ఎదుట సమ్మె చేపట్టిన కార్మికులకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్తో కలిసి ఆమె సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంథని ఎమ్మెల్యే మానీఫెస్టో కమిటి చైర్మన్గా ఆర్టీసీ కార్మికులకు హామీలు ఇచ్చి అవి అమలు చేయడంలో విఫలం అయ్యాడని విమర్శించారు. ఆర్టీసీ కార్మికులు ఏనాడు తమ సమస్యలు విన్నవించుకోలేదని, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ఆర్టీసీ కార్మికులకు హామీలు ఇచ్చి మోసం చేశారని అన్నారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేలా గెజిట్ తీసుకువచ్చారని, 95శాతం పూర్తి కాగా మిగిలిన ఐదు శాతం పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంద న్నారు. ఈనాడు మహలక్ష్మి పథకం అమ లులోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ కార్మికు లతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆమె దుయ్యబట్టారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం అయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

సాయిబాబా దేవాలయ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

వలిగొండ, ఏప్రిల్ 23 (నినాదం): మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయ నూతన పాలకవర్గం గురువారం ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షుడుగా గౌరిశెట్టి అశోక్ను ఏకగ్రీవంగా ఎన్నుకొని ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపిటిసి బెలిదే నాగేశ్వర్ హాజరయ్యారు, గౌరవ అధ్యక్షునిగా సోమనబోయిన సతీష్ ముదిరాజ్, గౌరవ సలహాదారులుగా డాక్టర్ దశరథ గౌడ్, దంతూరి సత్తయ్య, కమిటీ ఉపాధ్యక్షుడుగా బోల్లె రామచంద్రయ్య, పోకల రమేష్, ప్రధాన కార్యదర్శిగా పంజాల రమేష్, కోశాధికారిగా చీకటిమల్ల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులుగా గజ్జల అమరేందర్, రేగూరి అమరేందర్, ప్రచార కార్యదర్శిగా నరసింహ బాధ్యతలు స్వీకరించారు.కార్యవర్గ సభ్యులుగా బుంగమట్ల ఆనంద్, బుంగమట్ల కిష్టయ్య, మురారిశెట్టి కృష్ణమూర్తి, బచ్చు శ్రీనివాస్, నువ్వుల శ్రీనివాస్, శీలోజు శ్రీరాములు, రచ్చ శ్రీనివాస్, దోగిపర్తి సంతోష్, గజ్జల శ్రీధర్, బోళ్ల శ్రీనివాస్ లలిత, అవిశెట్టి సంతోష్, గుండా బాలాజీ, బోడ కుమారస్వామి, తాళ్ల శ్రీనివాస్, చింతల

ప్రశాంత్ తదితరులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గౌరిశెట్టి అశోక్ మాట్లాడుతూ శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని, భక్తులకు మరింత మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు కట్టుబడి ఉంటానని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి అందరి సహకారం అవసరమని ఆయన కోరారు.

కార్యకర్తల బలంతోనే బిఆర్ఎస్ పార్టీ దృఢం

పిల్లుట్ల రఘు

హుజూర్ నగర్, ఏప్రిల్ 23 (నినాదం):
పిల్లుట్ల రఘు బిఆర్ఎస్ పార్టీలో 26వ తేదీ చేరిక ఖరారు కావడంతో నియోజకవర్గంలోని పార్టీ నాయకుల్లోమరియు యువతలో ఉత్సాహం ఉరకలు వేస్తూ సందడి వాతావరణం నెలకొంది. దానిలో భాగంగానే గురువారం పిల్లుట్ల రఘు తన అనుచర ఘనంతో అన్ని మండలాలు కలియ తిరుగుతూ ముఖ్యమైన నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. మఠంపల్లి మండల కేంద్రంలో ర్యాలీగా వెళ్లి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో స్వామి వారి ఆశీస్సులు అందుకొని అనంతరం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య గారు మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు మన్నెం శ్రీనివాసరెడ్డి గార్ల అధ్యక్షతన జరిగిన మఠంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువ నేత పిల్లుట్ల రఘు మాట్లాడుతూ ఈనెల 26న మాజీ మంత్రివర్యులు కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో నేను చేరడం జరుగుతుందని, ఇట్టి చేరిక కార్యక్రమానికి మఠంపల్లి మండలం నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఓజో ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు భారీ ఎత్తున తరలి వెళ్లి పాల్గొనవలసిందిగా కోరారు. తెలంగాణ రాష్ట్రం గత పదేళ్లుగా కేసీఆర్ చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ఎంతో

అభివృద్ధి చెందిందని, అట్టి తెలంగాణని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 10 ఏళ్లు వెనక్కి తీసుకు వెళ్లిందని తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ ఉద్యమంలోనూ, ప్రభుత్వం లోనూ, ఇటు ప్రతిపక్షంగాను కీలక పాత్ర పోషించి తెలంగాణ అభివృద్ధికి తోడ్పడుతుందని, అట్టి పార్టీని కార్యకర్తలే ముందుండి నడిపిస్తూ పార్టీని దృఢంగా తయారు చేశారని కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీ బలమని ఈ సందర్భంగా తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు పలు గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, కమిటీల సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

-నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 23 (నినాదం):
ప్రభుత్వ పథకాలను విస్తృతంగాప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఆ దిశగా చర్యలుతీసుకోవాలని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవిపేర్కొన్నారు. గురువారం వనపర్తి జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలోజిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ కమిటీ దిశా సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి దిశా కమిటీ చైర్మన్, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లురవి, కో చైర్మన్ మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ హాజరయ్యారు. వీరితోపాటు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శసురభి ఉన్నారు. ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను విస్తృతంగాప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఆ దిశగా చర్యలుతీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని శాఖల వారీగా సమీక్షించిన ఎంపీ,అధికారులు తమ పరిధిలోని పథకాలను ప్రజలకు చేరవేయాల్సిందిగా విజ్ఞప్తిచేశారు. జిల్లాలోని విద్యా, వైద్య, రహదారులు, భవనాలు, సంక్షేమ శాఖలు,పౌరసరఫరాలు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల పరిధిలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవా లన్నారు. విద్యుత్ శాఖ అధికారులు పీఎం సూర్య ఘర్ అనే పథకానికి సంబంధించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. తద్వారా ప్రజలు దానిని వినియోగించుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులను ఆదా చేసుకోగలరని తెలిపారు. పశుసంవర్ధక శాఖ పరిధిలో జీవాలకు సకాలంలో టీకాలువేసి రైతులకు సహకరించాలని సూచించారు. హౌసింగ్ శాఖకు సంబంధించి జిల్లాలు మొత్తం 6,203 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా వాటిలో కేవలం 4864 ఇండ్లుమాత్రమే గ్రౌండింగ్ అయ్యాయని, మిగతా 1340 ఇండ్లను వేగంగా గ్రౌండింగ్ చేసి నిర్మాణాలు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారికిఆదేశించారు. ఇండ్లు మంజూరు అయిన తర్వాత కూడా లబ్ధిదారులు నిర్మాణంప్రారంభించుకోకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థికకారణాలవల్ల ఇండ్ల నిర్మాణం చేసుకోలేని వారు ఉంటే వారికి స్వయం సహాయకబృందాల ద్వారా రుణాలు ఇప్పించాలని సూచించారు. ఆర్థికంగా అత్యంత వెనుకబడినవారై ఉంటేనే వారికే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించామని కాబట్టి వారందరూ ఇల్లుకట్టుకునే విధంగా చొరవ తీసుకోవాలని సూచించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి విద్యార్థులకు స్కాలర్షిప్లపెండింగ్ లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించిఏమైనా పెండింగ్ ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎంపీ సంబంధిత అధికారులకువిజ్ఞప్తి చేశారు. అన్ని సంక్షేమ శాఖల వసతి గృహాల్లో ఖాళీ సీట్లు ఉంటేపంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి రూ.13 కోట్లతో మొత్తం 199సీసీ రోడ్లు మంజూరు కాగా వాటిల్లో ఇంకా 25 సిసి రోడ్లు నిర్మాణంపెండింగ్లో ఉందని వాటిని వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలనిసూచించారు. గ్రామపంచాయతీ భవనాలకు సంబంధించి మొత్తం 268 గ్రామపంచాయతీలకుగాను 158 గ్రామపంచాయతీలకు ఇప్పటికే

భవనాలు ఉన్నాయని, మిగతా వాటిలో కొన్నిపురోగతిలో ఉన్నాయని, ఇంకా 29 గ్రామపంచాయతీలకు భవనాలు లేవని వాటినినిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగాకూలీలకు సకాలంలో డబ్బులు అందేలా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రజలకుఎల్పిజి గ్యాస్ పొందడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పౌర సరఫరాలఅధికారికి ఎంపీ సూచించారు. బ్యాంకర్లు ప్రజలకు ఉపాధి కల్పించేప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం, ఎమ్ ఎస్ ఎం ఈ లకు ప్రాధాన్యత ఇవ్వాలనిసూచించారు. ప్రతి బ్యాంకు పరిధిలో ఎన్ఎస్ఎంఈ, ముద్ర, పీఎం విశ్వకర్మపథకాల పరంగా లబ్ధిదారులకు వేగంగా రుణాలను మంజూరు చేసి ఉపాధికిసహకరించాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకుసంబంధించి శాంక్షన్ అయ్యి బ్యాంకుల దగ్గర పెండింగ్ ఉన్న వాటిని వేగంగాపరిష్కరించాలని తెలియజేశారు. ఇకపోతే బ్యాంకర్లు కార్పొరేట్ సోషల్రెస్పాన్సిబిలిటీ కింద సమాజానికి తమ వంతు సహకారాన్ని సహాయాన్ని అందజేయాలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలోసిటీ స్కాన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా జిల్లాలోనిప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లను కూడా వారు సామాజిక బాధ్యతగా నిర్మించడం జరిగిందని తెలిపారు. తదుపరి బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రభుత్వపాఠశాల విద్యార్థినులకు 500 సైకిల్లు అందజేయడం జరుగుతుందని అందుకుముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ఇదేవిధంగా జిల్లాలో ఉన్న అందరూబ్యాంకర్లు సమాజానికి తమ వంతు కృషిగా సామాజిక బాధ్యత కింద సహాయం చేయాలనివిజ్ఞప్తి చేశారు. మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామపంచాయతీ భవనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఏ ఒక్క గ్రామంలోనూ గ్రామ పంచాయతీ భవనం లేకుండా ఉండొద్దనిఆదిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులుమట్టి నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించి ఏ ప్రదేశంలో భూమి ఏ పంటకుఅనుకూలంగా ఉందో పరీక్షించి ఆ దిశగా రైతులు పంటలు వేసుకునేలా అవగాహనకల్పించాలన్నారు. అదేవిధంగా రైతులకు పిఎం కిసాన్ సమాన్ నిధి పథకాన్ని లబ్ధిని చేకూర్చాలని ఆదేశించారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రజలకు పథకాల లబ్ధిని చేకూర్చాలని సూచించారు. అధికారులు ప్రభుత్వం నుంచి ఏవైనా నిధులు రావాల్సి ఉండి పెండింగ్లో ఉంటే కలెక్టర్ ద్వారా తమ దృష్టికితీసుకురావాలని తద్వారా తాము ఆ నిధులను విడుదల చేపించేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. కార్మిక శాఖకు సంబంధించి శ్రమ యోగి మాంధన్ యోజనఅనే పథకాన్ని విస్తృతంగా ప్రమోట్ చేయాలని ఆదేశించారు.

ఘనంగా స్వామివారి హుండీ పూజ

చింతపల్లి, ఏప్రిల్ 23(నినాదం) :
మండలంలోని వింజమూరు గ్రామ సమీపంలో ఉన్న శ్రీ హరిహర క్షేత్రంలో కొలువుతీరిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం స్వామివారి హుండీని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ హుండీ తయారీకి మండలంలోని గొడకొండ్ల గ్రామానికి చెందిన తెరటిపల్లి వెంకటయ్య, జయమ్మ దంపతులు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షురాలు కావేటి యాదమ్మ ఫకీరకు లక్ష రూపాయల విరాళం అందజేశారు. మండలంలోని కుర్మపల్లి గ్రామానికి చెందిన నల్ల గిన్నెల మల్లికార్జున్ చారి ఈ హుండీని తయారు చేశారు. ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ హుండీ ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా తెరేడ్పల్లి గురునాథం విద్యావతి దంపతులు, తెరటిపల్లి వెంకటయ్య, జయమ్మ దంపతులు, పూజలు నిర్వహించారు. అనంతరం హుండీలో అక్కడ ఉన్న వారంతా డబ్బులు వేశారు. ఈ కార్యక్రమంలో లౌక్య శ్రీ ఆసుపత్రి ఎం.డి డాక్టర్ రాజేష్,ఆలయ పూజారులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులకు వివిధ సంఘాల మద్దతు

మిర్యాలగూడ, ఏప్రిల్ 23(నినాదం):
ఆర్టీసీ కార్మికులు గత రెండు రోజులుగా సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా సిఐటియు , ఏఐటీయూసీ, మాల మహానాడు ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక బస్టాండ్ నుండి ఆర్టీసీ కార్మికులతో పాటు సిఐటియు కార్యకర్తలు స్థానిక అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మల్లేష్, సిపిఐ నాయకులు బంటు వెంకటేశ్వర్లు, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులు కోరుకుంటున్న న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్మికులు కోరుతున్నది గొంతెమ్మ కోర్కెలు కావని గతంలో ప్రభుత్వాలు ఇచ్చిన హామీ మేరకే వారు కోరుతున్నారని కార్మికులందరికీ ప్రభుత్వ పరం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రైవేట్ వాహనాలకు అనుమతి ఇవ్వకుండా ఆర్టిసి ఎలక్ట్రికల్ బస్సులను కొనుగోలు చేసి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు తిరుపతి రామ్మూర్తి, ఎం.రవినాయక్ జగదీష్చంద్ర, కోటిరెడ్డి, కరీం, ఆర్టీసీ జేఏసీ నాయకులు పాండురంగయ్య చైర్మన్ శ్రీనివాస్, కన్వీనర్ సోమయ్య, కోటయ్య, మహేందర్, డి.వి.రత్నం లు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

వలిగొండ, ఏప్రిల్ 23 (నినాదం):
మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన పలువురు ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా వారి వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో విడుదలైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులు సిరివేని లింగస్వామికి 19 వేలు, వేముల శ్రీరాములు కు 24 వేల రూపాయలు, అదేవిధంగా రేపాల సత్యనారాయణకు 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ చెక్కులను గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్ లు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కసిరబోయిన మత్స్యగిరి, వేముల అనిల్, కొడితాల కర్ణాకర్, పోలెపాక నరసింహ, పిట్టల సుధాకర్, జక్కల మత్స్యగిరి, బుర్ర శివ, బొలుగుల రాజు, బోగారం ఎల్లయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కుమ్మరి సంఘం కార్య వర్గ సభ్యునిగా కుందనపల్లి బాలకృష్ణ

మిర్యాలగూడ ఏప్రిల్ 23 (నినాదం):
నల్లొండ జిల్లా కుమ్మరి సంఘం కార్య వర్గ సభ్యునిగా కుందనపల్లి బాలకృష్ణ ను నియమించినట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం ప్రకటించారు. గురువారం జిల్లాకేంద్రం లో జరిగిన కార్యక్రమం లో నియామక పత్రాన్ని బాలకృష్ణ కు అందజేశారు.ఈ సందర్భంగా కుందనపల్లి బాలకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లోఉన్న 33 జిల్లాలలో కమిటీలు కలిగిన ఏకైక సంఘం టీ ఆర్ కే ఎస్ అని,నల్గొండ జిల్లా లో మొత్తం 33 మండలాల కమిటీలు, 6 నియోజకవర్గాల కమిటీలు పూర్తి అయ్యాయని, తనకు అప్పగించిన భాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని ప్రతి కుమ్మరి వ్యక్తికీ, సంఘానికి సేవ చేస్తానని అన్నారు.ఈ వేసవి కాలంలో మట్టి కుండలని, మట్టి పాత్రలని వాడాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కన్వీనర్ రాధారపు బిక్షపతి , కో కన్వీనర్ గంగాధరి వెంకటేశ్వర్లు,జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.